ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం


నాగారం మున్సిపాలిటీలో ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి, పక్కన చైర్మన్ చంద్రారెడ్డి

- నాగారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం
- అభివృద్ధే బీఆర్ఎస్ గెలుపునకు నాంది
- వర్షంలోనూ జోరుగా పార్టీ శ్రేణులు ప్రచారం
- ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన
- పథకాలను వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తున్న శ్రేణులు

## ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది


మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ పరిధిలోని సాకేత్ ప్రనామ్ గృహ సముదాయంలో బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎంపీపీ పద్మా జగన్‌రెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 24:** ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉందని కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 6, 14, 17, 18వార్డుల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో టీఆర్ఎస్‌కు ఓటు వేసినందుకు మేడ్చల్ నియోజకవర్గంలో మున్సిపాలిటీ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాల్లో అనేక అభివృద్ధి చేశానని, మరో మారు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సంక్షేమ, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే ముందు ఉందని, అందుకు ఓటర్లు అందరు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి కేసీఆర్‌ను మూడో సారి సీఎంను చేయాలని కోరారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. నాగారం మున్సిపాలిటీలో చౌరస్తాలు, పార్కులు అభివృద్ధి చేశామని,అంతర్గత మురికి కాలువలు, సీసీ, బీటీ రోడ్లు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్‌లు, తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మళ్లీ గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి పనులు, లింక్ రోడ్లు, బాక్స్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, పార్టీ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

### పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో..

**పీర్జాదిగూడ:** బీఆర్ఎస్ ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మంత్రి మల్లారెడ్డి గెలునకు నాందిపలుకుతాయని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, సుభాష్‌నాయక్, హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, కౌడె పోచయ్య, బండి రమ్య సతీశ్‌గౌడ్, ప్రసన్నలక్ష్మి వారివారి డివిజన్లలో మేడ్చల్ అభ్యర్థిమల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ మ్యానిఫెస్టోను అందజేసి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, వార్డుకమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కొర్రెములలో..

**ఘట్‌కేసర్ రూరల్:** నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఎదురే లేదని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఒరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. మండల పరిధి కొర్రెములలో మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వివరించి కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గరాజు గౌడ్, వార్డుసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శామీర్‌పేట మండలంలో..

**శామీర్‌పేట:** శామీర్‌పేట ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్‌లు బాలమణి, కుమార్‌యాదవ్, జాము రవి, సరసం మోహన్‌రెడ్డి, దార భాస్కర్, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యాయాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, జగదీశ్‌గౌడ్, లింగం, బాలేశ్, రాపెని కుమార్, విష్ణు, ముక్కెర సంజీవయాదవ్‌లతో పాటు పార్టీ శ్రేణులు ఉమ్మడి శామీర్‌పేట ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### మేడ్చల్ మండలంలో..

**మేడ్చల్ రూరల్:** మేడ్చల్ మండలంలో బీఆర్ఎస్ నేతలు, మహిళా నాయకురాళ్లు ఇంటింటికీ తిరిగి మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. మండలంలోని రాజబొల్లారం గ్రామంలో జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ అందజేసిన పథకాలను వివరిస్తూ, బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ వస్తేనే బతుకులు బాగు పడుతాయని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంకిత రవినాయక్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు సుదర్శన్, ప్రకాశ్‌రెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట పెద్దమ్మ కాలనీలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్


మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మహిళా నేతలు



మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నర్సింహస్వామి యాదవ్


కొర్రెములలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు


పీర్జాదిగూడ ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతులను అందజేస్తున్న మేయర్ జక్క వెంకట్‌రెడ్డి,నాయకులు


దమ్మాయిగూడ 13వ వార్డులో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వసుపతి రమేశ్‌గౌడ్, నాయకులు


నాగారం మున్సిపాలిటీలో ప్రచారంలో భాగంగా మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ యువ నేత రాహుల్ రెడ్డి, నాయకులు


దమ్మాయిగూడలో బీఆర్ఎస్ కరపత్రాలను అందజేస్తున్న వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి


మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మేడ్చల్‌లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నేత

పీర్జాదిగూడ 25వ డివిజన్లో ఇంటింటికీ మ్యానిఫెస్టో అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి




మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, మహిళా నేతలు